# అంతర్ కళాశాలల క్రీడా పోటీలు షురూ




**కపోతాలను ఎగురవేస్తున్న అతిథులు**

- 52 కళాశాలల నుంచి వేయి మంది క్రీడాకారిణుల రాక
- ప్రారంభించిన కేయూ వీసీ సాయన్న

**హసన్‌పర్తి:** నగరంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కాకతీయ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల మహిళల క్రీడా పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. కేయూ పరిధిలోని ఆదిలాబాద్, ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన డిగ్రీ కళాశాలల క్రీడాకారిణీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేయూ వైస్ చాన్స్‌లర్, ప్రొఫెసర్ సాయన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడాకారులను అత్యుత్తమ స్థాయిలో తీర్చిదిద్దే విధంగా శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. క్రమశిక్షణ ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చన్నారు.. ఓటమి అనేది విజయానికి సంకేతమన్నారు. రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ క్రీడాకారిణులు అంతర్జాతీయస్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు. స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ సురేష్‌లాల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థినులే అత్యధిక శాతం క్రీడల్లో రాణిస్తున్నారన్నారు. కిట్స్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ తొమ్మిది అంశాల్లో (బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, చెస్, హ్యాండ్‌బాల్, కబడ్డీ, ఖో ఖో, టేబుల్ టెన్నిస్, వాలీబాల్) పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 52 కళాశాలల నుంచి వేయి మంది క్రీడాకారిణులు పాల్గొన్నట్లు తెలిపారు. తొలుత అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శాంతికపోతాలను ఎగురవేశారు. కిట్స్ కళాశాల సెక్రటరీ నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, కేయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సత్యనారాయణరెడ్డి, కిట్స్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న వీసీ సాయన్న**

ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

# ఓటమి విజయానికి సోపానం

## కేయూ వీసీ సాయన్న




క్రీడలను ప్రారంభిస్తున్న ముఖ్య అతిథులు

**హసన్‌పర్తి, సెప్టెంబరు 24:** క్రీడల్లో ఓటమి అనేది విజయానికి సోపానమని కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ఆర్.సాయన్న అన్నారు. సోమవారం ఎర్రగట్టుగుట్ట వద్ద గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో వుమేన్ ఇంటర్ కాలేజీ టోర్నమెంట్స్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు స్పోర్ట్స్ లారెట్స్‌ను మనసులో పెట్టుకుని మంచి క్రీడాకారులుగా ఎదగాలన్నారు. ప్రతీ విద్యార్థి మంచి లక్షణాలు, క్రమ శిక్షణ ఉన్నట్లయితే ఎక్కడైనా బతుకవచ్చునన్నారు. విద్యార్థినులు ప్రతీ విషయాన్ని పరిశీలించే తత్వాన్ని నేర్చుకుని, శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలన్నారు.

అనంతరం కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ డి.సురేష్‌లాల్ మాట్లాడుతూ క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించి కేయూకు పేరు, ప్రఖ్యాతులు తీసుక రావాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ఎక్కువ శక్తి సామర్థ్యాలు ఉంటాయన్నారు. అనంతరం కళాశాల డీన్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ పింగిళి రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ 9 రకాల క్రీడల్లో 52 కళాశాలల నుంచి బ్యాడ్మింటన్-23, బాస్కెట్‌బాల్-9, చెస్-32, ఖోఖో-38, టేబుల్ టెన్నిస్-6, వాలీబాల్-30 జట్లు పాల్గొన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, ట్రెజరర్ నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ కె.అశోక్‌రెడ్డి, కేయూ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్‌లో ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్ (ఉమెన్)కేయు

**వరంగల్ స్పోర్ట్స్, సెప్టెంబర్ 24 (ప్రభన్యూస్):** స్థానిక కిట్స్ వరంగల్ ఇంజనీరింగ్ కాలేజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం వారు కేయు స్పోర్ట్స్ బోర్డు వారి సౌజన్యంతో 3 రోజుల ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్ ఫర్ ఉమెన్‌ను నిర్వహిస్తున్నామని కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొ. కె. అశోకారెడ్డి తెలిపారు. ఈ టోర్నమెంట్‌ను ముఖ్య అతిథిగా కేయు వైస్ ఛాన్సలర్ ప్రొ. ఆర్. సాయన్న కిట్స్ ప్లేఫిల్డ్‌లో జ్యోతి ప్రజ్వలన, పావురాలను ఎగురవేసి ప్రారంభించా రు. ఈసందర్భంగా విసి సాయన్న మాట్లాడుతూ విద్యా ర్థినులు ఆదర్శవంతమైన స్పోర్ట్స్ లారేట్స్‌ను మనసులోపెట్టుకొని ఇండియా యొక్క మంచి భావిభారత పౌరులు గా ఎదగాలని కోరారు. అన్ని రకాల పోటీలలో పాల్గొని ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ చేయడం మా ముందున్న లక్ష్యం అని తెలిపారు. గౌరవ అతిథిగా స్పోర్ట్స్ బోర్డ్ కేయు. వరంగల్ సెక్రటరీ ప్రొ. డి. సురేష్ లాల్ మాట్లాడుతూ మీ శాయ శక్తులా ఆటలలో పోరాడి విజయం సాధించాలని కోరారు. మన విశ్వ విద్యాలయాన్ని ఆటలలో ఎత్తుకు తోసుకరావాలని ఆకాంక్షించారు. గ్రామీణ విద్యార్థినులు ఎక్కువ శక్తి సామర్థ్యాలు ఉన్న ఆణిముత్యాలు కావున ఎక్కువ పోటీలలో పాల్గొనాలని అన్నారు. గౌరవ అతిథిగా కిట్స్ ట్రెజరర్ పి. నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులకు బంగారు భవిష్యత్ ఉండాలి. కిట్స్ ఏ టోర్నమెంట్‌కైన సరిపోను సదుపాయాలు ఫిజికల్ ఎడ్యుకేసన్ విభాగం ఉన్నాయని తెలిపారు. ఈప్రోగ్రాంలో కె. ప్రిన్సిపాల్ ప్రొ. సత్యనారాయణ, కిట్స్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఎం. పైశలు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



పావురాలను ఎగురవేస్తున్న ప్రొ. ఆర్. సాయన్న తదితరులు

# అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

- కేయూ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ సాయన్న
- కిట్స్‌లో ఇంటర్ కాలేజియేట్ ఉమెన్ టోర్నమెంట్ ప్రారంభం

**భీమారం, న్యూస్‌టుడే:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సాయన్న అన్నారు. హసన్‌పర్తి మండలం భీమారం కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కేయూ స్పోర్ట్స్ బోర్డు, కిట్స్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే ఇంటర్ కాలేజియేట్ ఉమెన్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాయన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి అనేక మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయమన్నారు. ఉమ్మడి వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల క్రీడాకారులు ఈపోటీల్లో పాలు పంచుకోవడం సంతోషకరమన్నారు. రాజ్యసభ సభ్యుడు, కిట్స్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ ఇక్కడ జరిగే టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చేరుకోవాలని ఆశిస్తున్నానన్నారు. క్రీడలపై ఆసక్తిని చూపే దిశగా కళాశాల వ్యాయామ అధ్యాపకులు పాటుపడాలని ఆయన సూచించారు. కళాశాల ట్రెజరర్ పి.నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో ఇదే కళాశాల మైదానంలో ఆడిన అనేక మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించారని గుర్తు చేశారు. కిట్స్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ప్రొఫెసర్ పింగిలి రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ 9 రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సుమారు 52 కళాశాలల నుంచి సుమారు వెయ్యి మంది క్రీడాకారిణులు పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం క్రీడా పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో కిట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి, కేయూ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సత్యనారాయణ, కిట్స్ కళాశాల అసిస్టెంట్ పీడీ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కోచ్‌లు, అధ్యాపకులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న వీసీ సాయన్న, కెప్టెన్ లక్ష్మీకాంతరావు తదితరులు


"మా పాప పుట్టిన రోజు - మరపురాని పండుగరోజు"
మీ చిన్నారి పుట్టినరోజు ప్రకటనను ఈనాడులో ఇవ్వండి
ఈనాడు వరంగల్ జిల్లా పేజీలో
B/W ప్రకటన కేవలం రూ. 500/- మాత్రమే
కలర్ ప్రకటన రూ. 700/- మాత్రమే
★ GST 5% అదనం
Cont : 8008001791
7674814477
8008695558
Size: 3x5
జన్మదిన శుభాకాంక్షలు

మా ముద్దుల పాపకి
ఆశీస్సులతో... జన్మదిన శుభాకాంక్షలు
అమ్మ - నాన్న



The inaugural ceremony of 3-day Inter Collegiate Tournaments at KITS play field

# KU inter collegiate tourney commences

OUR BUREAU

**Warangal:** The three-day Inter Collegiate Tournaments for Women organised by the Department of Physical Education, Kakatiya Institute of Technology & Science Warangal (KITSW) has commenced on Monday. The tourney was inaugurated by Kakatiya University Vice-Chancellor Prof R Sayanna, and University Sports Board Secretary Prof D Suresh Lal at the KITS play field.

Speaking on this occasion, Prof Sayanna advised the students to take part in sports alongside focusing on their academics. "Make use of the facilities provided in the colleges while harnessing the inherent talent," he told the students.

Nurturing one's talent requires lot of hard work and scientific methodology, he said, stating that "A sound body in a sound mind". Sports also help in balancing the emotions and reduce the stress, he added.

Prof D Suresh Lal said that the best players selected in this tournament will play for KU team in inter university tournament at the national level.

Rajya Sabha member, KITS Warangal secretary & correspondent Capt. V Lakshmikantha Rao stressed the need for encouraging sportspersons of rural backdrop.

Head Department of Physical education and dean administration Prof P Ramesh Reddy said that as many as 172 teams numbering above 1,000 students from 52 colleges from the erstwhile districts of Adilabad, Khammam and Warangal are participating in events such as chess, Kho kho, badminton, hand ball, basketball, kabaddi, table tennis, volley ball and cross-country.

# క్రీడలను విద్యలో భాగంగా పరిగణించాలి

**• కేయూ వీసీ ప్రొఫెసర్ సాయన్న**

**నవతెలంగాణ-హసన్‌పర్తి**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను కూడా విద్యలో భాగంగా పరిగణించాలని కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ సాయన్న అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫిజికల్ ఎడ్యూకేషన్ విభాగం ఆధ్వర్యంలో కేయూ స్పోర్ట్స్ బోర్డు సౌజన్యంతో మూడ్రోజుల మహిళా ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్‌ను సోమవారం వీసీ సాయన్న జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు లేని చదువు విద్యార్థులకు అసంతృప్తిగా ఉంటుందని తెలిపారు. క్రీడలను అకాడమిక్‌లో భాగంగా పరిగణించాలని సూచించారు. క్రీడలతో శారీరకంగా, మానసికంగా దృఢత్వాన్ని పెంచుకునే అవకాశం ఉందని తెలిపారు. దృఢత్వంతో పాటు ఆరోగ్యపరంగా విద్యార్థులకు ఉపయోగపడుతుందని చెప్పారు. క్రీడలు విద్యార్థుల్లో స్నేహపూర్వక పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విలువలు, క్రమశిక్షణ భాద్యత, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చని సూచించారు. ప్రస్తుత ప్రపంచంలో విద్యార్థులు క్రీడలకు విలువ ఇవ్వకుండా స్మార్ట్ ఫోన్‌లు, టీవీలు, వీడియోగేమ్‌లకు అతుక్కుపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటలకు ప్రాధాన్య మివ్వకపోవడంతో విద్యార్థుల్లో శారీరక శ్రమ తగ్గిపోయి, కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల్లో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించిన ప్రఖ్యాత క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్, చైర్మన్, రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ కిట్స్ యాజమాన్యం చదువుతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల మధ్య సామాజిక సంబంధాలు, టీం స్పిరిట్ పెంపొందించుకోవచ్చని సూచించారు.

## కిట్స్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 2కే రన్

కిట్స్ కళాశాలలో సోమవారం ఎన్ఎస్‌-ఎస్‌డే సందర్భంగా వాలంటీర్లు 2కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కిట్స్ ఎన్ఎస్ఎస్ వాలీంటీర్ల ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపులు స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షన్ వంటి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో ట్రెజరర్ పి నారాయణరెడ్డి, ఫిజికల్ ఎడ్యూకేషన్ విభాగం డీన్ ప్రొఫెసర్ రమేష్‌రెడ్డి, పీఆర్వో ప్రభాకరచారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**పావురాలను ఎగురేస్తున్న వీసీ సాయన్న, కెప్టెన్ లక్ష్మీకాంతారావు**



క్రీడలను ప్రారంభిస్తున్న రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు,కేయూ వీసీ సాయన్న



ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్ క్రీడల్లో గౌరవ వందనం చేస్తున్న క్రీడాకారులు

# అంతర్జాతీయ క్రీడల్లో రాణిస్తున్న మహిళా క్రీడాకారులు

- క్రీడలతో దేహ దారుఢ్యం
- క్రేయూ వీసీ ప్రొఫెసర్ సాయన్న
- హాజరైన రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతారావు

భీమారం,సెప్టెంబర్24: అంతర్జాతీయ క్రీడల్లో మహిళలు రాణిస్తూ దేశప్రతిష్టను పెంచుతున్నారని కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆర్ సాయన్న అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఎర్రగట్టుగుట్ట ప్రాంతంలోని కిట్స్ ఇంజినీరంగ్ కాలేజీలో సోమవారం కేయూ పరిధిలోని ఇంజినీరింగ్, డిగ్రీ కాలేజీ విద్యార్థులకు ఇంటర్ కాలేజియేట్ క్రీడలను రాజ్యసభ సభ్యులు,కిట్స్ కాలేజీ సెకట్రరీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు, వీసీ సాయన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ పురుషులతో పోటీపడుతూ రియో ఒలంపిక్స్‌లో తెలంగాణ బిడ్డ సింధూ సిల్వర్ పతకం సాధించిందన్నారు. విద్యార్థులకు క్రీడలతో దేహ దారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. యూనివర్సిటీ స్థాయిలో క్రీడకారులకు నాణ్యమైన శిక్షణ ఇస్తున్నామన్నారు. రాజ్యసభ సభ్యులు,కిట్స్ కాలేజీ సెకట్రరీ కెప్టెన్ లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ క్రీడల్లో జయాపజయాలు సహజమని, జూనియర్లకు ప్రోత్సాహం అందించాలన్నారు. కేయూ స్పోర్ట్స్ సెక్రటరీ డాక్టర్ సురేశ్‌లాల్ మాట్లాడుతూ తొర్రూర్‌కు చెందిన సిక్కిరెడ్డి బ్యాడ్మింటన్‌తో అర్జున అవార్డు ఎంపికైక కావడం గొప్ప విషయమన్నారు. కాలేజీ ట్రెజరర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ కిట్స్ కాలేజీలో వ్యాయామ విద్యను 36 సంవత్సరాల నుంచి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల ప్రారంభ కార్యక్రమంలో కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి, కాలేజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి ప్రొఫెసర్ రమేశ్‌రెడ్డిలు మాట్లాడారు. ఈ పోటీల్లో కేయూ పరిధిలోని అదిలాబాద్,ఖమ్మం,వరంగల్ జిల్లాల్లోని ఇంజినీరింగ్, డిగ్రీ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఈ పోటీల్లో బాస్కెట్‌బాల్,వాలీబాల్, ఖో-ఖో,చెస్,క్రాస్‌కంట్రీ, కబడ్డీ,హండ్‌బాల్, బాడ్మింటన్,టేబుల్ టెన్నిస్ క్రీడల్లో 51 టీంలు పోటీల్లో పాల్గొననున్నాయి. ఈ కార్యక్రమంలో కేయూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సత్యనారాయణ, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.